క్లుప్తంగా

అన్ని రకాల వరి పంటలకు బోనస్ ఇవ్వాలి

మాక్లూర్: దొడ్డు, సన్న రకం అనే తేడా లేకుండా అన్ని రకాల వరికి బోనస్ ఇవ్వాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని రాంచంద్రపల్లి, కల్లేడి తదితర గ్రామాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యంను సోమవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ అంటూ రైతుల్ని మోసం చేశారన్నారు. కనీసం రైతులు పండించిన అన్ని రకాల ధాన్యంకు రూ: 500 బోనస్ వర్తింపజేయాలన్నారు. లేనిచో రైతులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఓటు వేసి ఆదర్శంగా నిలవాలి



ఆర్మూర్‌టౌన్: న్యాయవాదులు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించి అందరికి ఆదర్శంగా నిలవాలని న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి అన్నారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం న్యాయవాదులకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను అసోసియేషన్ సభ్యులకు జెస్సు అనిల్‌అందజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ నమోదు చేయించుకోవాలన్నారు. న్యాయవాదులు అరుణ్‌కుమార్, చిలుకకిష్టయ్య, పోచన్న, అమితాబ్ కిరాడ్, అవుల అశోక్, జిజిరామ్, రమేష్,ఖాందేష్ సంగీత పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్): మండలంలో సోమవారం కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పీఆర్టీయూ ప్రతినిధులు ప్రారంభించారు. మండలంలోని నీలా, రెంజల్, తాడ్‌బిలోలి, కేజీబీవీ, మోడల్ స్కూల్, దూపల్లి, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఓటరు నమోదు పత్రాలను అందించారు. రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్, ఇన్‌చార్జి ఎంఈవో ఆంజనేయులు, ప్రతినిధులు నర్సింహారెడ్డి, సాయిబాబ, శ్రీరాం, అయ్యూబ్, రఫీక్ ఉల్ అజీమ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు



రుద్రూర్: పోతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మండల పశు వైద్యాధికారి సురేష్ కుమార్, సిబ్బంది మంజుల, గోపాల మిత్రలు రియాజ్, సాయిలు, రైతులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి



రెంజల్(బోధన్): చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయచారి, మాజీ ఎంపీపీ మొబిన్‌ఖాన్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను సోమవారం వారు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, సూపరింటిండెంట్ శ్రీనివాస్, నాయకులు సాయరెడ్డి, సాయిబాబగౌడ్, దనుంజయ్, ఇందిరారెడ్డి, కుర్మె శ్రీనివాస్‌యాదవ్, పోచయ్య, జావీద్, గంగపుత్ర సంఘం ప్రతినిధులు శంకర్, పిల్లి రాజన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి



ఎడపల్లి(బోధన్): సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ, విశ్వ హిందూపరిషత్, బజరంగ్‌దళ్, హిందూ వాహినిల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆలయ ధ్వంసం, హిందువులపై లాఠీచార్జి ఘటనలను ఖండిస్తూ సోమవారం ఎడపల్లిలో వారు సంఘ విద్రోహ శక్తుల దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఎడపల్లి బంద్ పాటించారు. నాయకులు కందగట్ల రాంచందర్, మల్లెపూల శ్రీనివాస్, నాయిని లక్ష్మణ్‌గౌడ్, శివచైతన్య, నవీన్, కట్కం సుధాకర్, వీరేందర్, సాయిరెడ్డి ఉన్నారు.

వేల్పూర్: హైదరాబాద్‌లో ముత్యాలమ్మ ఆలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం రాత్రి వేల్పూర్‌లో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. హిందూ ఆలయాలపై దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.

జీపీ భవన నిర్మాణం ఎప్పుడో?

- పోచంపాడ్‌లో రెండున్నరేళ్ల క్రితం శంకుస్థాపన
- ఇప్పటికీ ప్రారంభం కాని పనులు



పోచంపాడ్‌లో శంకుస్థాపన చేసిన శిలాఫలకం



పాత భవనంలో కొనసాగుతున్న జీపీ కార్యాలయం

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వం 2022లో రూ.20లక్షల నిధులను మంజూరు చేసింది. అదే సంవత్సరం మార్చిలో పనులకు అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా పనుల్లో ఇప్పటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. దీంతో పాత భవనంలోనే జీపీ కార్యాలయం కొనసాగుతుంది.

ముందుకురాని కాంట్రాక్టర్..

2018లో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటులో భాగంగా పోచంపాడ్ గ్రామ పంచాయతీ ఏర్పాటు అయింది. మండలంలోని సోన్‌పేట్ గ్రామ పంచాయతీకి అమ్లెట్ గ్రామంగా పోచంపాడ్ కొనసాగింది. పోచంపాడ్ అమ్లేట్ గ్రామం అయినప్పటికీ సోన్‌పేట్ గ్రామ పంచాయతీ కేంద్రం పోచంపాడ్‌లోనే నిర్వహించారు. భవనం పురాతనమైనది కావడంతోపాటు ఇరుకు గదులు ఉండటంతో నూతన భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు చేశారు. కానీ తక్కువ ఎస్ఎల్ఆర్ రేట్లతో పనులు ఉండటంతో కాంట్రాక్టర్లు ఎవరు కూడ ముందుకు రావడం లేదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి వెంటనే నూతన జీపీ భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సోన్‌పేట్‌లో అదే పరిస్థితి..

మండలంలోని సోన్‌పేట్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు కూడ ముందుకు సాగడం లేదు. భవన నిర్మాణం కోసం 2022లోనే గత ప్రభుత్వం రూ.20లక్షల నిధులను మంజూరు చేసింది. కానీ పనులు ముందుకు సాగడం లేదు. సోన్‌పేట్ పంచాయతీ కార్యాలయ నిర్వహణ పోచంపాడ్ కేంద్రంగా సాగడంతో ఇప్పటికీ అక్కడ గ్రామ పంచాయతీ భవనం లేదు. పాఠశాల భవనంలోనే గ్రామ పంచాయతీనిర్వహిస్తున్నారు.పాలకులు,అధికారులు స్పందించి సోన్‌పేట్‌లో నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

"త్వరలో ప్రారంభిస్తాం..

నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ఇంకా ప్రారంభం కాలేదు. నిధుల ఇబ్బంది లేదు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం.

– షరీఫ్, పంచాయతీరాజ్ ఏఈఈ, బాల్కొండ

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి





నవీపేటలో ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు.. దూపల్లిలో..



పోతంగల్‌లో..

రుద్రూర్/రెంజల్/నవీపేట: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పలు మండలాల్లో వారు వేర్వేరుగా రాస్తారోకో, ధర్నాలు నిర్వహించారు. పోతంగల్ మండల కేంద్రంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్ కార్యాలయానికి వెళ్లి ఆర్ఐ సాయిలు వినతిపత్రం అందజేశారు.రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో పలువురు రైతులు, బీఆర్ఎస్ నాయకులు స్థానిక విండో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. చైర్మన్ భూంరెడ్డికి వినతిపత్రం అందించారు. అక్కడి నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండ్‌లో రోడ్డుపై భైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సమాచారం అందుకున్న రెంజల్ ఎస్సై సాయన్న అక్కడికి చేరుకుని వారితో ఆందోళనను విరమింపజేశారు. నవీపేటలోని బాసర రహదారిపై బీజేపీ నాయకులు రాస్తారోకో చేశారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వెంకట రమణకు అందజేశారు.

ఆధ్యాత్మికం..

■ **శివాలయంలో ప్రత్యేక పూజలు**



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తహసీల్దార్ గజనాంద్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన ప్రసాదంను స్వీకరించారు.

■ **వైభవంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన**



రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామంలో సోమవారం ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



మోర్తాడ్: పిల్లల ఆరోగ్య సంరక్షణపై దృష్టిసారించాలని జిల్లా పోషణ అభియాన్ కో–ఆర్డినేటర్ శ్రీదేవి సూచించారు. భీమ్‌గల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం భీమ్‌గల్, వేల్పూర్ మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్యంగా ఉన్న పిల్లలు వేరుగా, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వేరుగా విభజించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. సీడీపీవో స్వర్ణలత, ఏసీడీపీవో జ్ఞానేశ్వరి, పోషణ అభియాన్ సూపర్‌వైజర్లు, సెక్టార్ సూపర్‌వైజర్లు అరుణకుమారి, ఉషారాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

హామీలను నెరవేర్చాలి

వేల్పూర్: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండలంలోని వికలాంగులు డిమాండ్ చేశారు. వేల్పూర్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదినెలలు గడుస్తున్నా వికలాంగులకు ఇచ్చిన హామీల్లో ఏమాత్రం కదలిక లేదన్నారు. ఇప్పటికైనా తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

చేపూర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్, హరిపూర్ గ్రామాల్లో సోమవారం బీజేపీ నాయకులు నర్సింహ నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా రెండు గ్రామాల్లో 125 సభ్యత్వాలను నమోదు చేశారు. దీంతో నర్సింహ నాయుడు బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి అర్హుడైనట్లు తెలిపారు. నాయకులు సురేష్ రుక్మాజీ, బాల్ నర్సయ్య, పిల్లి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో గ్రామ పంచాయతీ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని గ్రామ గురడి రెడ్డికాపు సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామానికి చెందిన దొడ్ల సత్యం అనే వ్యక్తి చేపట్టిన అక్రమ నిర్మాణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంపీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెలవులో ఉన్న డీఎల్‌పీవో విధుల్లో చేరగానే అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ కేజీబీవీ పాఠశాల విద్యార్థిని దివ్యశ్రీ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు పాఠశాల అధికారిణి గంగమణి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని సోమవారం అధ్యాపకులు అభినందించారు.

ఏబీసీ సెంటర్‌కు కుక్కల తరలింపు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కుక్కలను జిల్లా కేంద్రంలోని ఏబీసీ సెంటర్‌కు తరలించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య సోమవారం తెలిపారు. ఆర్మూర్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉండటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు కుక్కలను ఏబీసీ సెంటర్ తరలిస్తున్నామన్నారు. వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి, వదిలేయనున్నట్లు తెలిపారు. కౌన్సిలర్ వరలక్ష్మి లింబాద్రి, సానిటరీ ఎస్సై గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, సిబ్బంది తదితరులున్నారు.

వ్యాపారాలు ప్రారంభం

రెంజల్(బోధన్): బ్యాంకు లింకేజీ రుణాలతో మండలంలోని దూపల్లి గ్రామంలో సోమవారం మహిళా సంఘాల సభ్యులు వ్యాపారాలను ప్రారంభించారు. ఏపీఎం చిన్నయ్య, స్థానిక బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ వాటిని ప్రారంభించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం..

■ **నూత్‌పల్లిలో నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక**

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లి విద్యుత్ ఉపకేంద్రంలో మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏడీఈ అశోక్, ఏఈ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ నుంచి పరిష్కార వేదిక చైర్మన్ నారాయణ, అధికారులు రామకృష్ణ, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు. డొంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్ మండలాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కార వేదికకు వచ్చి విన్నవించుకోవాలని సూచించారు.

■ **బోధన్‌లో నేడు విద్యుత్ అంతరాయం**

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏడీఈ నగేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ, అనీల్ టాకీస్ రోడ్, సరస్వతి నగర్, న్యూ బస్టాండ్, తట్టికోట్ రోడ్డులో నేడు ఉదయం 10గం.ల నుంచి మధ్యాహ్నం 1గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

■ **అంకాపూర్‌లో నేడు మహాధర్నా**

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మండలం అంకాపూర్ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం మహా ధర్నా చేపట్టనున్నట్లు అంకాపూర్ హిందూ సమితి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. హిందు ఆలయాలపై దాడిని నిరసనగా ఈ మహా ధర్నా చేపడుతున్నట్లు సభ్యులు తెలిపారు. హిందువులు ధర్నాలో భారీసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



వర్ని: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, వారిని మోసం చేస్తుందని బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ ఆరోపించారు. చందూరు మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం నూతన కమిటీ ఎన్నిక

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ వాల్మీకి సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నికున్నారు. కమిటీ అధ్యక్షుడిగా దీపక్ వాల్మీకి, గౌరవ అధ్యక్షుడిగా విజయ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా ధర్మేందర్ కాగడ, ఉపాధ్యక్షులుగా దీపక్, బల్జీత్ సింగ్, ధరమ్‌వీర్, కోశాధికారులుగా కాగడ బాదల్ సింగ్, ఆర్గనైజర్స్‌గా సీహెచ్ సురేష్, రాజు, విజయ్, కమల్, విషాల్, కుందన్, లీగల్ అడ్వైజర్‌గా అడ్లూరి శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు.

ఎల్‌వోసీల అందజేత..

బాల్కొండ/మోర్తాడ్: బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని ఇద్దరు బాధితులకు వైద్య చికిత్స కోసం సోమవారం సుమారు రూ.3లక్షల ఎల్‌వోసీలను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అందజేశారు. బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవీపేట: మండలంలోని నాగేపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది మహిపాల్‌రెడ్డి తల్లి గంగవ్వ ఈనెల 17న అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, గడుగు గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, పులి శ్రీనివాస్‌రావ్, మోభిన్, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ ప్రారంభం

వేల్పూర్: వేల్పూర్ విద్యావనరుల కేంద్రంలో సోమవారం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని ఎంఈవో రేణుక ప్రారంభించారు. ఐఈఆర్‌పీలు శైలజ, మౌళిక పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో వైద్య శిబిరం

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద క్రిబ్‌కో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. కంపెనీ ఉమ్మడి జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణరెడ్డి, దేవేందర్, శంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఆలూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్



కుద్వాన్‌పూర్‌లో..



కల్లెడి గ్రామంలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో సోమవారం స్థానిక సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఆలూర్ మండల కేంద్రంతో పాటు దేగాం, మచ్చర్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలూర్ సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ ప్రారంభించారు. నందిపేట్ మండలంలోని కుద్వాన్‌పూర్, దత్తాపూర్, షాపూర్, తొండకూర్ గ్రామలలో పీఏసీఎస్ చైర్మన్ వాకిడి కార్తీక్ రెడ్డి ప్రారంభించారు. మాక్లూర్ మండలంలోని కల్లేడి, రాంచంద్రపల్లి గ్రామాలలో మాక్లూర్ విండో చైర్మన్ బూరోల్ల అశోక్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు.మోస్రాలో కొనుగోలు కేంద్రాన్ని వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొత్తిమీర్‌కార్ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తెలిపారు. ఆయా సొసైటీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యంతో రైతుల తిప్పలు



పోతంగల్ శివారులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతులు



ధాన్యాన్ని కుప్పలు చేస్తున్న రైతు

రుద్రూర్/ఎడపల్లి: అకాల వర్షం అన్నదాతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్న దశలో గత మూడు రోజులుగా ప్రతిరోజు వర్షం కురవడంతో ఆరబోసిన ధాన్యం కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రుద్రూర్, పోతంగల్, కోటగిరి శివారులో సోమవారం అరగంట పాటు కురిసిన వర్షానికి రోడ్లపైన, పొలాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ధాన్యం తూకం చేయనందున రోడ్ల పైన రాశులు పోసి కాపలా ఉండాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ధాన్యంపై టార్పాలిన్ కప్పి దేవుడిపై భారం వేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎడపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలకు ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయి రంగు మారుతుండడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నాను.

పోలీసు అమరులకు నివాళి

ఎడపల్లి: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమర పోలీసులకు నివాళులు అర్పించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ముగిసిన ఊరపండుగ



ఎడపల్లి(బోధన్): మండలంలోని ఠానాకాలన్ గ్రామంలో సోమవారం ఊరపండుగ వేడుకలు ముగిశాయి. ఈసందర్భంగా ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తాం



మోర్తాడ్: భీమ్‌గల్ కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	జిగ్రా (తెలుగు)=11.30, 5.40 మానాన్న సూపర్‌హీరో(తెలుగు)- 2.50, మార్టిన్(తెలుగు)-9.00
స్క్రీన్-2 –	దేవర పార్ట్-1 (తెలుగు) - 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3 –	వేట్టయన్ (తెలుగు) - 11.50, 3.20, 6.50, 10.20
స్క్రీన్-4 –	విశ్వం (తెలుగు)- 10.00, 4.15, 10.30, జనక అయితే గనక (తెలుగు)- 1.15, 7.30.

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20, 1.20, 4.20 10.30, దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	కల్లుకంపౌండ్(తెలుగు)-10.40, జనక అయితే గనక(తెలుగు)-1.30, లవ్‌రెడ్డి (తెలుగు)-4.30, జిగ్రా(హిందీ)- 10.30
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)- 10.30 4.35 7.40 10.40, ఖడ్గం(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 10:10 ది వైల్డ్ రోబోట్ (తెలుగు) - 1.40, 7.45, 10.15, దేవర పార్ట్-1(తెలుగు)- 4.10
స్క్రీన్-2	ది వైల్డ్ రోబోట్(తెలుగు)-10.30, విశ్వం (తెలుగు) - 1.00 7.15, జనక అయితే గనక (తెలుగు)-4.15 10.30
స్క్రీన్-3	ఇద్దరు (తెలుగు)-10.00, లవ్‌రెడ్డి (తెలుగు) - 1.00 7.30, వేట్టయన్ (తెలుగు) - 4.00, ఖడ్గం (తెలుగు) - 10.30
స్క్రీన్ -4	రివైన్డ్(తెలుగు)-10.25, వీక్షణం(తెలుగు) - 1.20, జిగ్రా(హిందీ) -4.00, వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,980		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800